## 5

సూపర్నెంటు ఆఫీసు కాగితముల మీద దస్కతులుచేసెను. వసారాలో అటు నిటు పచారు చేయుచు నడుమ నడుమ దారికేసి తలయెత్తి చూచుచుండెను.

తపాలావాడు వచ్చెను. సలాముచేసి ఒక ఉత్తరముల కట్టను బల్లపయి నుంచెను. సెలవుగొని వెళ్ళిపోయెను.

వెంటనే సూపర్నెంటు గబగబ ఆ యుత్తరముల నన్నింటిని తిరుగవేసెను. వానిలో నుండి రెండుత్తరములను తీసికొని డ్రాయింగు రూములోనికిఁజని తలుపులు మూసికొనెను.

అతడా యుత్తరములలో దేనిని ముందు తెఱచుటకు పాలుపోక నాలుగయిదు నిమిషములు తటపటాయించెను.

అందొక కవరు తీసికొని ఆ కేక రాక్షసములతో తిలకించెను. పిదప మెల్లగా విప్పెను. రెప్పవాల్చక చూచెను. అందు మూడే బంతులు. మూడు బంతులను ముమ్మాఱు చూచి యతడు దానిని పుష్పపాత్రమున నుంచెను.

రెండవ యుత్తరమును విప్పుచుండగా నతని చేతులు నట్టుపడెను. గుండియలు స్పందించెను.

"- మీ రెండవ దరఖాస్తు గూడ అందెను. ఇపుడు చాల చిక్కులు గలవు. ఈ తడవ గూడ మీ పెండ్లికి సెలవీయబడదని చెప్పవలసి వచ్చి నందులకు చింతగా నున్నది."

సూపర్నెంటు మొగము మొదట కొంచెము వాడు చూపెను. పిదప గీచిన కందమాయెను.

అతడా యుత్తరమను డ్రాయరు మీదఁ బడవయిచి యొకగ్రుద్దు గ్రుద్దెని. పిదప చేతితో లాగి నేల పడవయిచి కాలితో మట్టెను. అదియెంత మొండిదోగాని చినుగలేదు.

అతడు చాల మితభాషి.కాని అతని మితభాషిత్వ మపుడు సడలెను. అవసరమున అసంభాషణము మాత్రము పాడియా?

అతడిటులనెను - "సూపర్నెంటుకు రెండుమార్లకు కూడ సెలవు దొరకలేదు. అందులో పెండ్లికి. సూపర్నెంటు కీటమా? అయినను సూపర్నెంటు ఒకరి సెలవు గతుకనేల? నాకు నేనే సెలవిచ్చి కొందును; చూతును వీరు చేయునది.

"నాకడ నాకు సెలవెందులకు? సెలవనుమాట నీచము. నే నిచటనే యుండి అచట కేతరీనును పెండ్లి యాడుదును."

అతని శరీరము చెమరు దోగెను. మోమును వంకరగా బెట్టి యతడా యుత్తరమును జూచి- " ఛీ నీ మొగము చూడరాదు" అని దాని నావలఁబడవయిచి అచటికి జని

"నాయనా! నూరేండ్లు బ్రతుకు! ఇదిగో నీకు ఈనాము" అని వెనుక నిలిచియున్న యామె తన మెడలోని హారమును టపా జవానుకు ఈయ చేయి జాపెను.

తీచ్చపడి టపా జవాను తీసికొనుటకు తటపటాయించుచుండగా ఆమె దాని నతని మీదికి విసరివైచెను.

అతడు పుచ్చుకొని "అమ్మా మీరెవరు?" అనెను.

ఆమె మాటాడలేదు.

"అమ్మా, మీ గులామును నన్ను మఱువకుడు" అనెను.

జయిలరు తెల్లబోయి చూచుచుండెను.

"ఏడయ్యా సూపర్నెంటు" అని టపాజవాను గద్దించెను.

"జయిలులో పని చూచుకొనుచున్నారు. అక్కడ పడవయిచి పొమ్ము."

"మీరయినా కొంచెం చెయ్యి దులపండి."

"సరే" అని జయిలరు సంతకము చేసెను. టపా జవాను మరియొక మారామెకు నమస్కారము చేసి "రాజా వారిని రైలు దగ్గర దర్శనం చేసుకుంటాను" అని వెళ్ళిపోయెను.

"అమ్మా! మీరీ చుట్టు ప్రక్కల నుండరాదు. బయట పిట్టగోడ కావల నుండుడు. ఊ. వడిగా పొండు! సిపాయికి పని కల్పింపకుడు."

ఆమె నగుమోముతో గోడ యావలి కేగెను. కొంతవడి కాపెబంధుగుల మొగములన్నియు ఆనందముచే దీపించెను. వారందఱును వాకిలిని కనులతో కాపలా కాయుచుండిరి.

తమ తమ పనులయిన పిదప వార్డరులు రాకపోకలు చేయుచుండిరి. జయిలరు వెళ్ళిపోయెను.

ఆమెయు ఆమె బంధుగులును సూపర్నెంటును గుఱించియు, 2567 గుఱించియు ప్రశ్నించిరి. కాని వారి కెవరును సమాధాన మొసగలేదు. ఇటు లారాత్రి గడచెను.

మఱునాడు సూపర్నెంటు పెండ్లి కొడుకై వచ్చెను.

అతడు కురిచీలో కూరుచుండి వ్రాతబల్ల మీద ఎదురుగా పడియున్న టెలిగ్రామును విప్పి చూచుకొని అప్రయత్నముగా కురిచీ వెనుక కానుకొనియెను.

• *భారతి – జూన్ – 1931* •